క్లుప్తంగా

వలంటీర్ పోస్టులకు ఇంటర్వ్యూలు

బేస్తవారిపేట: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్ పోస్టులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. బేస్తవారిపేట, ఖాజీపురం, కోనపల్లె, పిటికాయగుళ్ల పంచాయతీ పరిధిలో ఖాళీగా ఉన్న ఐదు వలంటీర్ పోస్టులకు 13 మంది ఇంటర్వ్యూలకు హాజరయ్యారు. ఎంపీడీఓ పార్వతి, ఎంపీడీఓ కార్యాలయ పర్యవేక్షకుడు చెన్నకేశవరెడ్డి, ఈఓపీఆర్డీ రామాంజనేయులు పాల్గొన్నారు.

నిత్యావసరాలు సక్రమంగా అందజేయాలి

ముండ్లమూరు: కార్డుదారులకు అన్ని రకాల సరుకులు సకాలంలో అందజేయాలని తహసీల్దార్ నయీం అహ్మద్ సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గురువారం డీలర్లతో ఆయన సమావేశమయ్యారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రతి కార్డు దారుడికి కంది పప్పు, గోధుమ పిండి, చక్కెర తప్పకుండా సరఫరా చేయాలన్నారు. రేషన్ బియ్యం పక్కదారి పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. నాలుగు నెలల నుంచి కంది పప్పు నిల్వలు తక్కువగా ఉన్న కారణంగా సరఫరా నిలిచిందని, మళ్లీ ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. నవంబర్ నెలకు కిలో కంది పప్పు 67 రూపాయలకే ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో డీటీ పుల్లారెడ్డి, వీఆర్వోలు, డీలర్లు పాల్గొన్నారు.

గృహ పరికరాలు దగ్ధం

రాచర్ల: మండలంలోని అనుమలవీడు పాత మసీదు బజారులోని సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎర్త్ సక్రమంగా లేకపోవడంతో నివాస గృహాల్లోకి రెండు ఫేస్‌లు కరెంటు సరఫరా కావడంతో నివాస గృహాల్లోని టీవీలు, ఫ్యాన్‌లు, ట్యూబ్‌లైట్లు, గృహపరికరాలు పూర్తిగా కాలిపోయాయి. నివాస గృహాల్లోకి రెండు ఫేస్‌లు కరెంటు సరఫరా కావడంతో ఫ్యాన్‌లు వేయకుండానే తిరుగుతున్నాయని బాధితులు తెలిపారు. అనుమలవీడులో లైన్‌మెన్ బదిలీపై వెళ్లిపోవడం, అనుమలవీడు సచివాలయంలో విధులు నిర్వహిస్తున్న జేఏల్ఎం పత్తా లేకుండా పోవడంతో గ్రామంలో విద్యుత్ సమస్యలు తీవ్రంగా మారాయి. ఈ విషయంపై విద్యుత్‌శాఖ ఏడీకి ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేకపోవడంతో విద్యుత్ సమస్య తీవ్రంగా మారింది.

పేదలకు నివేశన స్థలాలివ్వాలి

మార్కాపురం రూరల్: పేదలకు నివాస స్థలాలు మంజూరు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని రాయవరం రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న ప్రభుత్వ స్థలంలో 150 మంది నిరుపేద మహిళలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పార్టీ నేతలు సయ్యద్ జావీద్ అన్వర్, గాలి వెంకట రామిరెడ్డి, బి.రామిరెడ్డి, మస్తాన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షతో మెరుగైన వైద్యం

దర్శి: పేదలందరికీ మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టారని డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ మాధవీలత అన్నారు. స్థానిక నగర పంచాయతీలోని ఒకటో సచివాలయం పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం జరిగింది. డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ మాధవీలత, డీపీఎంఓ వాణీశ్రీ, డీఐఓ పద్మజ ఆరోగ్య సురక్ష క్యాంప్‌లు పరిశీలించారు. మాధవీలత మాట్లాడుతూ ప్రజలందరికీ తమ ఇంటి వద్ద ఆరోగ్య సేవలు అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలు, విజయవాడ వంటి ఆస్పత్రులకు రిఫర్ చేసి అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరించి పలు చికిత్సలు చేయిస్తోందని చెప్పారు. ఎంపీపీ సుధా అచ్చయ్య మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా దర్శి నియోజకవర్గంలో ఎంతోమంది పేదలు వైద్యం చేయించుకోవడమే కాకుండా ఉచిత మందులు కూడా పొందారని చెప్పారు. 365 మందికి వైద్య పరీక్షలు చేసి 10 మందిని మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు రిఫర్ చేశారు. రోగులను వైద్యులు కిరణ్మయి, శ్రీనివాస్, సృజన, సంగీతలు వైద్య పరీక్షలు చేశారు. మున్సిపల్ కమిషనర్ మహేశ్వర రావు, మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ కుమ్మిత అంజిరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ షకీలా అమీన్‌బాషా, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కౌన్సిలర్లు మేడం మోహన్‌రెడ్డి, తాళ్లూరి బాబూరావు, వి. వీసీ రెడ్డి, హజ్బు, వలి, కర్ణ భాస్కర్, పట్టణ అధ్యక్షుడు కట్టికోట హరీష్, పట్టణ జేసీఎస్ కన్వీనర్ ఎదురు కోటిరెడ్డి పాల్గొన్నారు.


దర్శి: వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌ఓ మాధవీలత


త్రిపురాంతకం: నడిగడ్డలో..

త్రిపురాంతకం: జగనన్న సురక్షతో ప్రజలందరికీ వైద్య సేవలందుతున్నాయని ఎంపీపీ కోట్ల సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నడిగడ్డలో గురువారం జగనన్న వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు వైద్య పరీక్షలు చేశారు. సర్పంచ్ మద్దికుంట చిన్న వెంకటేశ్వర్లు, వైఎస్సార్ సీపీ కో కన్వీనర్ చల్లా యల్లారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు రహమాన్, పంచాయతీ సెక్రటరి వై. శ్రీనివాసరావు పాల్గొన్నారు. వైద్యాధికారులు బ్రహ్మతేజ, స్నేహ మాదురి, వి.శేఖర్ నాయక్, రవిచంద్రరెడ్డి వైద్య పరీక్షలు చేశారు. సుమారు 400 మందికి వైద్య పరీక్షలు చేశారు. వైఎస్సార్ కంటి వెలుగు వైద్య పరీక్షలు చేశారు.

చర్చి నిర్మాణానికి బూచేపల్లి విరాళం


చర్చి నిర్వాహకులకు విరాళం అందజేస్తున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

దర్శి: మండలంలోని చందలూరులో చర్చి నిర్మాణానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు రూ.1.5 లక్షలు విరాళం అందజేశారు. ఆయన నివాసంలో చర్చి నిర్వాహకులు కలిసి చర్చి నిర్మాణానికి సహకరించాలని కోరడంతో అందుకు స్పందించిన ఆయన వెంటనే నగదు అందజేశారు. అందుకు వారు బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

చలివేంద్ర కొండకు కూడా..

చలివేంద్ర కొండపై నిర్మిస్తున్న కళ్యాణ మండపం, అన్నదాన సత్రానికి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ శాసనసభ్యుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు రూ.3 లక్షల విరాళం అందజేశారు. నిర్వాహకులు శివప్రసాదరెడ్డిని తన నివాసంలో కలిసి నిర్మాణ విషయం తెలపగా వెంటనే ఆయన స్పందించి మూడు లక్షల విరాళం అందజేశారు. నిర్వాహకులు బూచేపల్లి వెంకాయమ్మకు, శివప్రసాదరెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.


విరాళం అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

50 వేల ఎకరాల్లో ఈ-క్రాప్ నమోదు

- ఆర్బీకేల్లో జాబితాల ప్రదర్శన
- అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని వ్యవసాయ శాఖ సూచన

మార్కాపురం టౌన్: మార్కాపురం సబ్ డివిజన్ పరిధిలో 50,636 ఎకరాల్లో పంటల వివరాలు ఈ-క్రాప్‌లో నమోదు చేసినట్లు ఏడీఏ రమాదేవి తెలిపారు. కంభం మండలంలో 3,970.54 ఎకరాలు, అర్ధవీడులో 8,749.05 ఎకరాల్లో, తర్లుపాడులో 8,552.46, మార్కాపురంలో 15,835.75, పెద్దారవీడులో 13,528.98 ఎకరాల్లో ఈ క్రాప్ నమోదు చేశామని వివరించారు. రైతుల జాబితాను సామాజిక తనిఖీ కోసం ఆర్బీకేల్లో ప్రదర్శిస్తున్నామని తెలిపారు. వివరాలు తనిఖీ చేసుకుని అభ్యంతరాలు ఉంటే తెలియజేసి సరిచేయించుకోవాలని సూచించారు. మార్కాపురం పట్టణ శివారులోని చెన్నరాయునిపల్లి రైతు భరోసా కేంద్రంలో ఈ-క్రాప్ జాబితాను ఏఓ దేవిరెడ్డి శ్రీనివాసులుతో కలిసి ఏడీఏ వివరించారు.

4,426 ఎకరాల్లో మిర్చి ఈ-క్రాప్

మార్కాపురం రూరల్: మార్కాపురం మండలంలో ఖరీఫ్ సీజన్‌లో 4,426 ఎకరాల్లో మిర్చి పంటను ఈ-క్రాప్ చేసినట్లు జిల్లా ఉద్యాన అధికారి వై.గోపిచంద్, మండల ఉద్యాన అధికారి డి.రమేష్ తెలిపారు. గురువారం చింతగుంట్ల, తిప్పాయపాలెం, మాల్యవంతునిపాడు, నికరంపల్లి, పెద్దనాగులవరం గ్రామాల్లో మిర్చి పంటను పరిశీలించి ఈ క్రాప్‌లో నమోదు చేశారు.

కొనకనమిట్ల మండలంలో..

కొనకనమిట్ల: మండలంలో ఖరీఫ్ సీజన్‌లో 13297 ఎకరాల్లో పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేసినట్లు ఏఓ ప్రసన్న రంగలక్ష్మి తెలిపారు. రైతుల ముసాయిదా జాబితా 29వ తేదీ వరకు ఆర్బీకేల్లో అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. అభ్యంతరాలు ఉంటే రాత పూర్వకంగా వీఏఏలకు తెలియజేయాలని సూచించారు.


పెద్దనాగులవరంలో ఈ-క్రాప్ నమోదును పరిశీలిస్తున్న హార్టికల్చర్ ఆఫీసర్ గోపిచంద్

పొదిలి మండలంలో..

పొదిలిరూరల్: పొదిలి మండలంలో 24330.44 ఎకరాల్లో పంటలను ఈ క్రాప్‌లో నమోదు చేసినట్లు ఏఓ ఎస్‌కే జైనులాబుద్దీన్ తెలిపారు. గురువారంకొండాయపాలెం రైతు భరోసా కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఈ-క్రాప్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టామని, అభ్యంతరాలుంటే 29వ తేదీలోగా తెలియజేయాలని చెప్పారు.

ఈ-క్రాప్ జాబితాపై అభ్యంతరాలు తెలియజేయాలి

తాళ్లూరు (ముండ్లమూరు): ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలకు సంబంధించి రైతుల వివరాలను సామాజిక తనిఖీ కోసం రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉంచినట్లు వయ్వసాయాధికారి ప్రసాదరావు తెలిపారు. స్థానిక రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ-క్రాప్ నమోదు వివరాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడుతూ ఈ-క్రాప్ జాబితాలో అభ్యంతరాలు ఉంటే తక్షణమే తెలియజేయాలన్నారు. మండలంలో 3439 మంది రైతులు 51 రకాల పంటలకు సంబంధించి 9504 ఎకరాల్లో సాగు చేసినట్లు తెలిపారు. వీఏఏ నాగరాజు ఉన్నారు.


కొండాయపాలెం గ్రామసభలో రైతులకు అవగహన కల్పిస్తున్న ఏఓ

దర్శి: దర్శి సబ్ డివిజన్ పరిధిలో ఖరీఫ్ సీజన్‌లో 125384 ఎకరాల్లో పంటల సాగు నమోదు చేసినట్లు ఏడీఏ బాలాజీ నాయక్ తెలిపారు. జాబితాను ఈ నెల 26వ తేదీన ఆయా గ్రామాల రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించినట్లు చెప్పారు. రైతులు తమ పంటల నమోదులో పొరపాటుగా తప్పులు నమోదై ఉంటే ఈ నెల 29లోపు తెలియజేయాలని కోరారు.

ఈ-క్రాప్ సామాజిక తనిఖీ గ్రామసభ

గిద్దలూరు రూరల్ : గిద్దలూరు సబ్‌డివిజన్ పరిధిలోని అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద ఈ నెల 26 నుంచి 29వ తేదీ వరకు ఈ-క్రాప్ ముసాయిదా జాబితాను సామాజిక తనిఖీ కోసం ప్రదర్శించనున్నట్లు గిద్దలూరు వ్యవసాయ సహాయ సంచాలకులు బాలాజీనాయక్ తెలిపారు. గురువారం ఓబులాపురం, ముండ్లపాడు రైతు భరోసా కేంద్రాల్లో ఖరీఫ్ 2023–24 ఈ-పంట సామాజిక తనిఖీ, గ్రామ సభ నిర్వహించారు. వ్యవసాయాధికారి విజయభాస్కరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్రిమెంట్ తప్పనిసరిగా తీసుకోవాలి

రాచర్ల: మొక్కజొన్న విత్తనాలు ఇచ్చే కంపెనీల దగ్గర నుంచి తప్పనిసరిగా అగ్రిమెంట్ తీసుకోవాలని వ్యవసాయాధికారి షేక్ అబ్దుల్ రఫీక్ అన్నారు. మండలంలోని ఆకవీడు, ఆరవీటికోట గ్రామాల్లో మొక్కజొన్నలో విత్తన ఉత్పత్తి సాగు చేసే రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్న పంటను సాగు చేసే సమయంలో, విత్తనాలు కొనుగోలు చేసే సమయంలో రైతులు ఆయా కంపెనీల నుంచి అగ్రిమెంట్ కచ్చితంగా తీసుకోవాలని వివరించారు. రెండు లేదా మూడు రకాల కంపెనీల పక్కపక్కనే మొక్కజొన్న పంటను సాగు చేయకూడదన్నారు. అనంతరం రైతులు సాగు చేసిన మొక్కజొన్న పంట పొలాలను పరిశీలించి రైతులకు తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. వ్యవసాయా విస్తరణాధికారి బి.సంపత్‌కుమార్, అకవీడు రైతు భరోసా కేంద్రం అగ్రికల్చర్ అసిస్టెంట్ వరలక్ష్మి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వ్యవసాయాధికారి అబ్దుల్ రఫీక్

బిందు సేద్యంపై రైతులకు అవగాహన


డ్రిప్‌పై అవగాహన కల్పిస్తున్న ప్రాజెక్టు అధికారులు

మార్కాపురం రూరల్: మండలంలోని గజ్జలకొండ గ్రామంలో క్షేత్ర స్థాయిలో బిందు సేద్య పరికరాలను ఎలా ఉపయోగించాలనే అంశంపై మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో రైతులకు గురువారం అవగాహన కల్పించారు. రైతు నారు గోవిందారెడ్డి పొలంలో నిర్వహించిన సమావేశంలో మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు జిల్లా సమన్వయకర్త ఎం.ఓబయ్య మాట్లాడుతూ.. డ్రిప్ పరికరాల ఏర్పాటు, డ్రిప్ పరికరాల వాడుక నిర్వహణ, నీటి యాజమాన్య పద్ధతులు, ఎరువుల యాజమాన్యాలపై, ఆమ్ల చికిత్స విధానాల గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో వీఏఏ నవీన్‌కుమార్, డీలర్ వెంకటేశ్వర్లు, ఫీల్డ్ అఫీసర్ అచ్చయ్య, ఆనంద్, రైతులు పాల్గొన్నారు.

పోలీసుస్టేషన్‌ను సందర్శించిన విద్యార్థులు


విద్యార్థినులతో ముచ్చటిస్తున్న ఎస్‌ఐ మహేష్

గిద్దలూరు రూరల్: పోలీసు అమరవీరుల దినోత్సవంలో భాగంగా గురువారం పోలీసుస్టేషన్‌లో ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని సూర్య విద్యానికేతన్ విద్యార్థులతో పోలీసులు ముచ్చటించారు. చెడుప్రవర్తనలు అలవాటు చేసుకోవద్దని, మంచి నడవడికతో మెలగాలని ఎస్‌ఐ మహేష్ సూచించారు పెద్ద గోల్స్ సాధించాలంటే ముందుగా చిన్నచిన్న గోల్స్ పెట్టుకొని వాటిని సాధించుకుంటూ ముందుకు సాగాలన్నారు. అనంతరం విద్యార్థులు పోలీసుస్టేషన్‌ను సందర్శించారు.

పోలీస్ సిబ్బంది రక్తదానం

దర్శి: పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా దర్శి సబ్ డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది రక్తదానం చేశారు. దర్శి సర్కిల్ కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 80 యూనిట్ల రక్తందానం చేసినట్లు డీఎస్పీ అశోక్‌వర్ధన్ తెలిపారు. సబ్‌డివిజన్ పరిధిలోని ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.


రక్తదానం చేస్తున్న ఎస్‌ఐలు


మాట్లాడుతున్న సీఐ భీమానాయక్

పుల్లలచెరువు: పోలీసుల సేవలు మరువలేనివని ఎస్‌ఐ శ్రీహరి అన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా గురువారం స్థానిక జెడ్పీ పాఠశాలలో విద్యార్థులకు వ్యాస రచన, వక్తృత్వపు పోటీలు ఎస్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసుల పాత్ర ప్రధానమైందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. హెచ్‌ఎం శ్రీనివాసరెడ్డి, ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు జానీబాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.


విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎస్‌ఐ శ్రీహరి

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మార్కాపురం: పోలీస్ అమరవీరుల వారోత్సవాల సందర్భంగా గురువారం మార్కాపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో వివిధ పాఠశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు సీఐ భీమానాయక్ తెలిపారు. లైంగిక వేధింపుల నుంచి స్త్రీలు, పిల్లల రక్షణ, సామాజిక పాత్రపై పోటీలు నిర్వహించామన్నారు. విజేతలకు బహుమతులను అందిస్తామన్నారు. శుక్రవారం ఉదయం 10 గంటలకు మార్కాపురం పట్టణపోలీస్ స్టేషన్ ఆవరణలో రక్తదాన శిబిరాన్ని విజయవంతంచేయాలని కోరారు. కమలా కళాశాలలో నిర్వహించిన వ్యాసరచన పోటీలో సీఐతో పాటు కరస్పాండెంట్ పవన్‌కుమార్, పట్టణ ఎస్సై కోటేశ్వరరావు, ప్రిన్సిపాల్ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

నేడు సచివాలయ కన్వీనర్ల సమావేశం

కొనకనమిట్ల: మండలంలోని అన్ని గ్రామాల సచివాలయ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు, పార్టీ నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు మండల జేసీఎస్ కన్వీనర్ సూరవరపు పెదవెంకటరెడ్డి తెలిపారు. పొదిలి వివేకానంద జూనియర్ కాలేజీ ఆవరణలో నిర్వహించే సమావేశానికి ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాల నిర్వహణపై ఎమ్మెల్యే దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. సమావేశానికి ఎంపీపీ, జెడ్పీటీసీ, మండల పార్టీ కన్వీనర్, సచివాలయ కన్వీనర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు తప్పకుండా హాజరై సూచనలు, సలహాలు అందించాలని కోరారు.

సబ్సిడీపై యూరియా

తర్లుపాడు: మండలంలోని కేతగుడిపి ఆర్బీకేలో యూరియా సబ్సిడీపై అందుబాటులో ఉన్నట్లు ఏఓ వెంకటేశ్వర్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అవసరమైన రైతులు పాస్‌బుక్ జిరాక్స్, ఆధార్ కార్డుతో సంప్రదించాలని సూచించారు. మండలంలోని రైతులు అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

స్టోరేజ్ ట్యాంక్ ఏర్పాటుకు స్థల పరిశీలన

తర్లుపాడు: ఇంటింటికి కుళాయి ద్వారా మంచినీటిని అందించేందుకు చేపట్టిన వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా మండలంలోని జగన్నాథపురంలో స్టోరేజీ ట్యాంకు నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని తహసీల్దార్ అబ్దుల్ హమీద్ గురువారం పరిశీలించారు. సుమారు 900 కిలోలీటర్ల సామర్థ్యం మేర నీరు నిల్వ చేసేందుకు గాను 10 సెంట్ల స్థలాన్ని కేటాయించినట్లు ఆయన తెలిపారు. జిల్లా ప్రజల నీటి కష్టాలు తీర్చేందుకు గొట్టిపడియ వద్ద 600 కోట్లతో నిర్మిస్తున్న ఇంటెక్ వెల్ నుంచి పైప్‌లైన్ ద్వారా నీటిని ఇక్కడకు చేర్చనున్నారు. 12 గ్రామాలకు ఈ సంప్ ద్వారా నీటిని సరఫరా చేయనున్నారు. మండలంలోని మేకలవారిపల్లి, గొల్లపల్లి, తర్లుపాడు తదితర ప్రాంతాల్లో పంపులు నిర్మించి ఇంటింటికి కుళాయి ద్వారా శుద్ధ జలం అందించనున్నారు.


జగన్నాథపురంలో స్థలాన్ని పరిశీలిస్తున్న తహసీల్దార్

ఆర్టీసీ కార్గో సేవలపై అవగాహన

మార్కాపురం: ఆర్టీసీ కార్గో సేవలను ప్రజలు ఉపయోగించుకోవాలని డిపో మేనేజర్ ఏఎస్ నరసింహులు కోరారు. గురువారం డిపో వద్ద సిబ్బంది, ప్రయాణికులకు ఆర్టీసీ కార్గో సేవలపై అవగాహన కల్పించారు. ఆర్టీసీలో పార్శిల్ బుక్ చేసుకుంటే డోర్ డెలివరీ కూడా ఇస్తామని చెప్పారు. కార్గో సేవలపై ప్రజల్లో విశ్వసనీయత ఉందని, 24 గంటల్లోనే డెలివరీ చేస్తున్నామన్నారు. కార్గో సేవలపై ఆర్టీసీ ఉద్యోగులు కూడా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు.


మాట్లాడుతున్న డీఎం నరసింహులు

నేడు ఆర్బీకే, హెల్త్ వెల్‌నెస్ సెంటర్ ప్రారంభం

తర్లుపాడు: మండలంలోని చెన్నారెడ్డిపల్లి గ్రామ పంచాయతీలో నూతనంగా నిర్మించిన ఆర్బీకే, హెల్త్ వెల్‌నెస్ సెంటర్లను ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి శుక్రవారం ఉదయం 8.30 గంటలకు ప్రారంభిస్తున్నట్లు సర్పంచ్ మురారి సుబ్బమ్మ, ఎంపీటీసీ వెంకటయ్య, సొసైటీ ప్రెసిడెంట్ కె.సత్యనారాయణరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. కార్యక్రమానికి ఎంపీపీ భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జెడ్పీటీసీ వెన్నా ఇందిర హనుమారెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు హాజరవుతారని తెలిపారు. పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

బూచేపల్లి ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయం


ఆర్థిక సాయం అందిస్తున్న తహసీల్దార్, కౌన్సిలర్లు

చీమకుర్తి: పూరిగుడిసెలు దగ్ధమైన బాధిత కుటుంబాలకు బూచేపల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా గురువారం తహసీల్దార్ పి.మధుసూదన్‌రావు, 9, 19 వార్డు కౌన్సిలర్‌లు కంజుల ప్రతాప్‌రెడ్డి, పాలపర్తి వెంకట్రావు చేతుల మీదుగా ఒక్కొక్కరికి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. బుధవారం చీమకుర్తి పిడతలపూడి రోడ్డులోని గిరిజన కుటుంబాలకు చెందిన దేవరకొండ వెంకటమ్మ, అంజమ్మ, సుబ్బమ్మకు చెందిన గుడిసెలు కాలి బూడిదైన సంగతి తెలిసిందే. విషయం తెలుసుకున్న జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి ఆర్థిక సహకారంతో అందించారు. దేవరకొండ దుర్గారావు, స్థానికులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి గ్రామోత్సవం

కంభం: దసరా శరన్నవరాత్రుల్లో భాగంగా చివరి రోజు అమ్మవారి గ్రామోత్సవం పట్టణంలోని పురవీధుల్లో వైభవంగా నిర్వహించారు. బుధవారం అర్ధ రాత్రి స్థానిక అమ్మవారిశాల నుంచి ప్రారంభమైన గ్రామోత్సవం జామియా మసీదు సెంటర్, చౌక్ సెంటర్, రామాలయం వీధి, అంకాళమ్మ తిప్ప, సాదుమియావీధి, తెలుగువీధి మీదుగా సాగుతూ గురువారం ఉదయం ముగిసింది. గ్రామోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో అమ్మవారిని ఊరేగించారు. భక్తులు కొబ్బరి కాయలు కొట్టి పూజలు చేశారు. కోలాటం, డ్యాన్స్‌బేబి డ్యాన్స్, విచిత్ర వేషధారణలు, కేరళ వాయిద్యాలు అందరినీ అలరించాయి. గ్రామోత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు తరలి వచ్చారు. మార్కాపురం డీఎస్పీ వీరరాఘవరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక సీఐ రాజేష్ కుమార్ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.


కంభం: గ్రామోత్సవంలో అమ్మవారు

గిద్దలూరురూరల్: దసరా ముగింపు సందర్భంగా పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో గురువారం వసంతోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మండలంలోని ముండ్లపాడులో అమ్మవారి ఉయ్యాలపేరంటం వైభవంగా నిర్వహించారు. ఉంజలసేవ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి లక్కీడిప్ ద్వారా బహుమతులు అందజేశారు.